www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -142 శనివారం 5 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

● పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం రేవంత్ ● హాకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ముఖ్యమంత్రి ఆరా

**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళు_న్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతోపాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాం?ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. మిగతా2లో...



## విద్యార్థులను తీర్చిదిద్దడంలో
# టీచర్లదే కీలకపాత్ర
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిలీ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**విద్యా ర్థులకు సరైన మార్గనిర్దేశం చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, మెంటార్‌షిప్ ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి వ్యక్తిత్వ వికాసానికి బలమైన మిగతా2లో...

## 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ
- పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం


2లో

## కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా
# రిసీవ్ చేసుకునేవారు
- కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో మిగతా2లో...

## హద్దులు దాటితే ఎవరిపైనైనా
# చర్యలు తప్పవు
- సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్


2లో



## కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం
- లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసానికి పిలుపు

**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదిక నుంచి ఆహ్వానం అందింది. యూరప్‌లో స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్, పెట్టుబడుల రంగాలకు సంబంధించిన ప్రముఖ మిగతా2లో...

## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం
# విజయవంతం
జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూరా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువ జామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూరా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల మిగతా2లో...

# ఢిల్లీలో కుండపోత వర్షం
● జలమయమైన విమానాశ్రయం ● విమాన సేవలకు తీవ్ర అంతరాయం


2లో

# కొండా సురేఖను తొలగించారు..
- పొంగులేటి సంగతి ఏమిటి?:
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు



2లో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

బరువు ఉన్న -05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన ౹ూూం-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది. మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు. జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. దౌలతాబాద్ మండలం గోకఫసల్వాడ్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవు

**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** తెలం గాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగి ంచడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు.

ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉం దని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధా రంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరిం చారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు.

వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తా యని సూచనప్రాయంగా చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.



# కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసం చేయాలని నిర్వాహకులు కేటీఆర్‌ను ఆహ్వానించారు. లక్సెంబర్గ్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి తరఫున ఆహ్వానం అందింది. ఆసియా, యూరప్ దేశాల్లో పెట్టుబడుల విధానాలు ఎలా భిన్నంగా ఉంటాయి? పెట్టుబడిదారుల రిస్క్ తీసుకునే ధోరణి, స్టార్టప్ వ్యవస్థాపకుల అంచనాలు, పెట్టుబడి అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం వంటి అంశాలపై ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సెషన్‌లో కేటీఆర్ మాట్లాడాలని నిర్వాహకులు కోరారు. భారత్‌ను అంతర్జాతీయ పెట్టుబడి, ఆవిష్కరణ వ్యవస్థలతో అనుసంధానించడంలో కేటీఆర్‌కు ఉన్న అనుభవం యూరప్‌లోని పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులకు ఉపయోగపడుతుందని తమ ఆహ్వానంలో నిర్వాహకులు పేర్కొన్నారు. భారత్, ఇతర అంతర్జాతీయ మార్కెట్ల మధ్య పెట్టుబడి సంబంధాలను పెంపొందించడంలో ఆయన దృక్పథం కీలకమని వారు అభిప్రాయపడ్డారు. యూరప్‌లోని ప్రముఖ పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ కార్యక్రమం స్టార్టప్ ఫైనాన్సింగ్, వ్యాపార వృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది. గత ఏడాది జరిగిన లక్సెంబర్గ్ వెంచర్ డేస్‌కు 28 దేశాల నుంచి 3,400 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వారిలో 300 మందికిపైగా పెట్టుబడిదారులు, 110 వెంచర్ క్యాపిటల్ ఫండ్ల ప్రతినిధులు ఉన్నారు యూరప్‌కు చెందిన పలు ప్రముఖ వెంచర్ క్యాపిటల్ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

# తెలంగాణలో కొత్తగా చేయూత పింఛన్లు

**• ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరణ**



**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు సమయంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు క్లారిటీ ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుల పరిశీలన సమయంలో మాత్రం కచ్చితంగా సమర్పించాలని సూచించారు. గీత కార్మికులకు ఆబ్కారీశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకున్నా ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు.ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువీకరణ పత్రం కావాలి.. దివ్యాంగులకు సదరం, యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ ఏడీ ధ్రువీకరణ పత్రం ఉండాలి. దరఖాస్తు సమయంలో ఈ ధ్రువీకరణ పత్రం లేకపోయినా పర్లేదని.. పరిశీలన సమయంలో మాత్రం సమర్పించాలని సూచించారు. గతంలో పింఛన్లు వచ్చి, ఆ తర్వాత ఆయా కారణాలతో ఆగిపోయిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. పరిశీలన సమయంలో మాత్రం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును కూడా పొడిగించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేయని చాలామంది ఉన్నారు.. వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 30 వరకు మొత్తం 4.34 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా 2.64 లక్షల మంది వితంతువుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో మరో 50వేలకుపైగా దరఖాస్తులు వస్తాయని అచంనా వేస్తున్నారు,

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్లదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పునాది వేయవచ్చని రాష్ట్రపతి పేర్కొన్నారు. అంకితభావంతో, శ్రద్ధతో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించి, వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు అత్యుత్తమ ప్రతిభను కనబరిచేలా ప్రోత్సహించగలరని ఆమె అన్నారు.ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని నవీకరించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని ముర్ము సూచించారు. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు ప్రశ్నించే, విషయాలను లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని ఆమె చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# ఢిల్లీలో కుండపోత వర్షం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# కొండా సురేఖను తొలగించారు

**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** ను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమె త్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్‌లోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితా లోని పేదల భూ ములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమ స్యలపై ప్రశ్ని స్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవ మానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాం కు లు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

**• పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం**

**హైదరాబాద్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** 7 నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 06 న ఎర్రవల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

# కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా రిసీవ్ చేసుకునేవారు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

# జుక్కల్ చౌరస్తా వద్ద బస్సు ప్రమాదం

**జుక్కల్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** జుక్కల్ చౌరస్తాలో వద్ద బస్సు ప్రమాదానికి గురైతంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 12 మంది గాయపడ్డారు. ప్రమాద సమా చారం అందుకున్న వెంటనే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ఆసు పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధి కారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

# బీసీల భూముల జోలికి వస్తే ఖబర్దార్

**తాటికొండ విక్రమ్ గౌడ్**



**ఆబిడ్స్, (ప్రజావినికిడి):** బీసీల భూముల జోలికి వస్తే ఖబర్దార్ అని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ అధికారులను హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం, అజీజ్‌నగర్ గ్రామం,సర్వే నంబర్ 22, 22/ఆ,శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ పరిసర ప్రాంతంలో ఉన్న దామ అరుణ్ కుమార్ సంబంధించిన భూమి విషయంలో జరుగుతున్న పరిణామాలపై బీసీ సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కొల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ,బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావుల కోల్ నరేష్ ప్రజాపతి సంయుక్తంగా మాట్లాడారు. బీసీల భూముల విషయంలో అధికార పార్టీ నేతలు కోర్టు కేసులను, పోలీసులను, అడ్డం పెట్టుకొని బెదిరించడం సరికాదన్నారు. భూమి విక్రయం ప్రత్యేక హక్కులతో న్యాయపరంగా సేల్ డీడ్ చేసుకున్న, దామ అరుణ్ కుమార్ సుమారు 2 ఎకరాల భూమిని కిలారు మధుమతి, అల్లూరి నీలిమ, జూబ్లీహిల్స్ వాసులకు విక్రయించారని, ఆ సమయంలో చెల్లించాల్సిన మొత్తంలో కొంత భాగం చెల్లింపు విషయంలో సమస్య ఏర్పడటంతో ఇరువర్గాలు వారి న్యాయవాదుల సమక్షంలో పరస్పర అంగీకారంతో సేల్ డీడ్ చేసుకున్నారని తెలిపారు.ఆ సేల్ డీడ్‌లో భూమిలో ఉన్న చెట్లు,వాటి సంరక్షణ,సాగు, పంటలు,పండ్లపై అరుణ్ దామకు హక్కులు ఉండేలా అలాగే భూమిలోకి వెళ్లేందుకు దారి ఇచ్చినప్పటికీ దౌర్జన్యం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. న్యాయపరంగా అన్ని ఉన్నాయని ఎవరైనా బీసీ భూముల జోలికి వస్తే సహించేది లేదని తెల్చి చెప్పారు. సమావేశంలో బీసీ జేఏసీ కో చైర్మన్ కాటేపల్లి వీరస్వామి,బీసీ జేఏసీ కన్వీనర్ జాజిల లింగం గౌడ్,బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్,బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి, బొద్దిని సదానందం, వెంకటేష్ గౌడ్, సత్యరాజ్ గౌడ్, ఇంద్రం రజక, శివమ్మ, హనుమంతు ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికు హటావో కెసిఆర్ కు సీఎం కరో

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):** రేవంత్ రెడ్డికు హటావో కెసిఆర్ కు సీఎం కరో అని అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. అంబర్పేట నియోజకవర్గంలో కెసిఆర్ ఆదేశాల మేరకు రెండో రోజు సందర్భంగా వంట వార్పు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రేపశీత్ రెడ్డి ప్రభుత్వం మూడేళ్లు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు ప్రజలకు ఒరిగి పెట్టింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. తెలుగింటి ఆడపడుచులకు షాది ముబారక్, తులం బంగారం అని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రజలకు బంగారం కొనొద్దని,పెట్రోల్ డీజిల్ వాడకూడదని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి 12 కోట్లు వస్తే కేవలం 50 లక్షలు ఖర్చు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ ను గెలిపించి మళ్లీ సీఎం చేయాలని ప్రజలను ఆకాంక్షించారు. వంటా వార్పు భోజన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టడంపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

**: బిఆర్ ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ (ప్రజావినికిడి):**



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్, కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి..

**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి దుండిగల్ సర్కిల్ 294 డివిజన్ డబుల్ బెడ్ రూమ్స్,డి.పోచంపల్లికి చెందిన పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక వివిధ సమస్యలను ఎదుర్కొంటు వారు రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ని సంప్రదించగా,ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.అనంతరం శుక్రవారం బొంగునూరి కిషోర్ రెడ్డి ఆయన కార్యాలయం నందు లబ్ధిదారులు గశీడిమైస్సమ్మ అబ్దుల్ రెహమాన్ డి.పోచంపల్లి ఉమాకాంత్ కి (పంతులు) వారి చేతుల మీదగా సిఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింహా రెడ్డి, గంట శివారెడ్డి, లింగం గౌడ్, తిరుపతి రెడ్డి, కృష్ణ, మహేష్,టీమ్ బికెర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# యాదవ కాలనీలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
పట్టణంలోని ఫరూఖ్‌నగర్ యాదవ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,శాంతిని అందించాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మాన్ని కాపాడే స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు.

అనంతరం చిన్నారులు, యువత ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు అంజయ్య యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్,జయలక్ష్మి కిషోర్,మహమ్మద్ ఎజాజ్ (అడ్డు),మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, నందకిషోర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి,నాయకులు రవి యాదవ్, ఆకుల శ్రీను,నందిగామ శ్రీనివాస్,వీరేశప్ప,భిక్షపతి, మహమూద్,చెర్క శివ,మంగ శ్రీశైలం,పిల్లి సాయి,పవన్ సింగ్,పిట్టల మల్లేష్,వినోద్, మహబూబ్ రోషన్,సుశాంత్, శన్ముఖ్ తదితరులు, కాలనీ వాసులు,భక్తులు,చిన్నారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌లో బాల గోకుల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## శ్రీకృష్ణ-గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు.. విజేతలకు బహుమతులు..







**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బాల గోకుల సమితి-షాద్‌నగర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ-గోపికల వేషధారణ పోటీలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం షాద్‌నగర్‌లోని సాయిరాజ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి బాల గోకుల సమితి అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏసీపీ లక్ష్మీనారాయణ,సీఐ సీతారాం, అందె బాబయ్య హాజరయ్యారు. సమితి ప్రతినిధులు వి. విజయ్‌కుమార్,జి.సత్యనారాయణ,స్వాతి రెడ్డి, వంశీకృష్ణ,ప్యాట అశోక్,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకృష్ణుడు రాధా గోపిక ల వేషధారణ లో ఆకట్టుకున్న చిన్నారులు..**

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని శ్రీకృష్ణుడు, రాధ,గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల ఆటపాటలు,నృత్యాలు,శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,షాద్‌నగర్‌లో ఇంత పెద్ద స్థాయిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడం అభినందనీయం అని ఏసీపీ లక్ష్మీనారాయణ ప్రశంసించారు. చిన్నారులను మన సంస్కృతి, సంప్రదాయాలకు చేరువ చేసేలా కార్యక్రమాన్ని నిర్వహించిన బాల గోకుల సమితి అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని అభినందించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధ, గోపికల వేషధారణలో పాల్గొనడం ద్వారా మన సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడం సంతోషకరమని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

**పిల్లలను భారతీయ విలువలతో తీర్చిదిద్దాలి.. నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**

బాల గోకుల సమితిషాద్‌నగర్ అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,శ్రీకృష్ణుడి జీవితం,ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే మన సంస్కృతి,సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,సమాజంపై ఉందన్నారు.

**పిల్లలకు విద్యతో పాటు సంస్కృతి,సంప్రదాయలు.**

పిల్లలను కేవలం విద్యలోనే కాకుండా భారతీయ విలువలు, నైతికత,సంస్కృతి,సనాతన సంప్రదాయాల పట్ల గౌరవంతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు మన పండుగలు, సంప్రదాయాలపై ఆసక్తిని పెంచవచ్చున్నారుగత మూడు సంవత్సరాలుగా బాల గోకుల సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని,ప్రతి ఏడాది ప్రజలు,తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

**వేషధారణ పోటీల్లో విజేతలకు బహుమతులు**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన వేషధారణ పోటీలకు డీవీఎన్ స్వామి, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.కృష్ణుడి వేషధారణ విభాగంలో మొదటి బహుమతి దివిక్ష,రెండో బహుమతి విద్యాశ్రీ,మూడో బహుమతి మహేష్ సాధించారు. గోపికల వేషధారణ విభాగంలో మొదటి బహుమతి నిత్యశ్రీ,రెండో బహుమతి అర్షిత,మూడో బహుమతి దివ్యాంక అందుకున్నారు.విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారికి ప్రత్యేక బహుమతులు అందించి ప్రోత్సహించారు.తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.
భక్తి,సాంస్కృతిక కార్యక్రమాలతో సాయిరాజ కన్వెన్షన్ హాల్ లో ఆహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుంది.చిన్నారుల ఉత్సాహం,తల్లిదండ్రుల ఆనందంతో జన్మాష్టమి వేడుకలు సందడిగా సాగాయి.
భవిష్యత్‌లో కూడా చిన్నారుల్లో భారతీయ సంస్కృతి,సనాతన సంప్రదాయాలు,నైతిక విలువలపై అవగాహన పెంపొందించేలా మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని బాల గోకుల సమితి నిర్వాహకులు తెలిపారు.

# కమ్మదనం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు దిశా నిర్దేశం..

## సూర్యదేవుని రథసారథి, అనూరుడునీ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి..

## విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దు..

## బక్కని నరసింహులు..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు నరసింహులు మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి సమాజం పట్ల అవగాహనతో గురువుల పట్ల విధేయతతో నడుచుకోవాలని అదేవిధంగా కష్ట సమయాలలో నిఘంటువుగా నిలబడి మనోధైర్యం కోల్పోకుండా,ప్రతి అంశాన్ని అవపోషణ చేసుకోవాలని ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఉపాధ్యాయులతో గాని తల్లిదండ్రులతో మీ సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి వారి సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు.
సూర్యదేవుని రథానికి (ఒకటే చక్రం)ఏడు గుర్రాలు కాళ్లు లేని (అనూరుడు) రథసారథిగా ఉన్నాడని అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.అదేవిధంగా ప్రకృతిలో భగవంతుడు ప్రసాదించిన వనరులను కాపాడుతూ భూమి పైన ఉన్నచెట్లను,చెరువులను,కుంటలను,వాగులను,కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒకరి పైన ఉందన్నారు,పది చెరువులు ఒక కొడుకుతో సమానమని పదిమంది కొడుకులు ఒక వృక్షంతో సమానం అని నమ్మి నాటి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అడవుల సంరక్షణ చేపట్టడం జరిగిందని విదేశీయుడు అయినఉల్ పిన్సన్ అనే వ్యక్తి కమ్మదనం ఫారెస్ట్ సందర్శించిన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు వన సంరక్షణ సమితి పేరుతో గ్రామంలోని ప్రజలందరినీ సభ్యులుగా చర్చి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారన్నారు.కమ్మ ధనం లోని అడవి 825 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉందని అహ్లాదకరమైన వాతావరణాన్ని ఇక్కడి ప్రజలకు పంచుతుందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 46 ఆశ్రమ పాఠశాలలు నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందన్నారు.
తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రతి జిల్లాలో గురుకుల పాఠశాలను నిర్మించారు అదేవిధంగా,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి వలన మన ప్రాంతంలోని ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



# తండాలో ఘనంగా వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

## వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని అందజేసిన రవీందర్ యాదవ్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** మండలంలోని మేళ్లగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీ తండాలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై,ఆలయానికి శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని అందజేసి విగ్రహ దాతగా నిలిచారు.

అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రజలందరికీ సుఖశాంతులు,ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, దేవాలయాలు భక్తి,ఆధ్యాత్మిక భావనలను పెంపొందించడంతో పాటు ప్రజలను ఐక్యం చేస్తాయని రవీందర్ యాదవ్ అన్నారు.దేవాలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందజేసిన ఇన్ముల్‌నర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్‌ను ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అభినందించారు.ఈ ప్రతిష్ఠ మహోత్సవంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మురళీధర్ రెడ్డి,



ఎన్ఆర్ఐ నాయకులు గోగు వెంకటనారాయణ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, సర్పంచులు మంగ రవి నాయక్,లలిత గోపాల్ నాయక్ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తండావాసులు పాల్గొన్నారు.

# పాపయ్య యాదవ్ నగర్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పాపయ్య నగర్ గోకుల యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని కమిటీ అధ్యక్షులు వెంకట్ రావు, గౌరవ అధ్యక్షులు ఆనబోయిన రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా2006 లో జన్మాష్టమి వేడుకలను ప్రారంభించామని 2016వ సంవత్సరానికి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోకుల యాదవ సంఘం కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధదేవి వేషాధారణలో అందరిని ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలు కోలాటం నృత్య ప్రదర్శనతో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్ కేఎం గౌరీష్,బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అంజలి యాదవ్, రాజశేఖర్ యాదవ్, బొడ్డువెంకటేశ్వరరావు,యాదగిరి రెడ్డి,సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులుద్వారంపూడి నాగిరెడ్డి,గడ్డం రాజేందర్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, తదితరులు పాల్గొని శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యాలు చేకూరాలని స్వామివారిని ప్రార్థించారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత సోదర భావం పరస్పర సహకారం మరింత బలపడాలని కోరారు.ఇలాంటి వేడుకలను నిర్వహించడం ద్వారా పిల్లలకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు తెలుస్తాయని మరియు శ్రీకృష్ణుని గొప్ప సందేశం తెలియజేయడం భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ దైవభక్తి మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో కోలాటం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు మహిళలకు శాలువాలతో సత్కరించి బహుమతులను అందజేశారు. గోకుల యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపయ్య నగర్ గోకుల యాదవ్ సంఘం కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు, భక్తులు, స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేశారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వద్ద జేఏసీ నాయకుల సందర్శన సంబరాలు.

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండలం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ స్థలాన్ని షాద్ నగర్ జేఏసీ నాయకులు సందర్శించారు. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చి ఎమ్మెల్యే అయితే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిలబెట్టుకున్నారని అదే మాటతో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టుబట్టడంతో 587 కోట్లు భూ సేకరణకు కేటాయించారని వారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు



తెలిపారు. అదేవిధంగా నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గెజిట్ నెం140 ను 191,ఎకరాలకు విడుదల చేశారని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,మాట్లాడుతూ, గత ప్రభుత్వం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని కేసీఆర్ నుండి మొదలు పెడితే స్థానిక మాజీ ఎమ్మెల్యే వరకు ఇక్కడి రైతాంగాన్ని మోసం చేశారని కానీ అధికారంలోకి వచ్చాక లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు జనార్దన్ వంగురి గంగిరెడ్డి,దర్శన్ గౌడ్,డైరెక్టర్ కరుణాకర్,బాదేపల్లి సిద్దార్థ, గొర్లరాము,గడ్డం జంగయ్య, నర్సింలు గణేష్,నక్క బాల్ రాజ్,కృష్ణయ్య,మందారం నర్సింలు,పరంజ్యోతి,బి. నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై వంటా వార్పుతో బీఆర్ఎస్ నిరసన

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కార్యక్రమం**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మహిళలు, రైతులు, వికలాంగులు,పేదల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు.నందిగామ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వంటా వార్పు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకుగురిచేస్తోందన్నారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం,రైతులకు ఇచ్చిన హామీలు,వికలాంగుల పెన్షన్ల పెంపు,కేసీఆర్ కిట్ పథకం అమలు,కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకంలో తులం బంగారం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వంవిస్మరించిందని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ,శిశు



సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి,మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు,అలాగే మాజీ మార్కెట్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ గ్రంథాలయ చైర్మన్లు,మాజీ వైస్ చైర్మన్లు,మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల,గ్రామ, మున్సిపాలిటీ,వార్డు అధ్యక్షులు,ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్







**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పట్టణంలో రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును పోలీసులు ఛేదించారు.పట్టణ సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇంటి యజమాని తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు.ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు.ఇంట్లోని వస్తువులతో పాటు ఒక ఐఫోన్,ఒక ఆపిల్ వాచ్,రూ.20 వేల నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు టెక్నికల్ ఆధారాలతో రోహిత్ కుమార్ (23)ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు.అతని వద్ద నుంచి ఒక ఐఫోన్,ఒక ఆపిల్ వాచ్,రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు బిహార్ రాష్ట్రానికి చెందినవాడిగా,ప్రస్తుతం కొత్తూరు ప్రాంతంలో నివసిస్తూ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్,ఏసీపీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పోలీసు అధికారులు,సీసీ కెమెరాలు,సాంకేతిక ఆధారాలను ఉపయోగి నిందితుడిని పట్టుకున్నట్లు వెల్లడించారు.

# అన్నోజిగూడ మిత్రానగర్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**ఘట్కేసర్,(ప్రజావినికిడి):**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం అన్నోజిగూడ మిత్రానగర్ కాలనీలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మిత్రానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో శ్రీ కృష్ణ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉట్టి కొట్టారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణ,రాధ, సత్యభామ వేషధారణ లో చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సలహాదారులు, మాజీ వార్డ్ మెంబర్ పయ్యావుల లక్ష్మి జానకిరాములు, అధ్యక్షులు పయ్యావుల సంతోష్,ప్రధాన కార్యదర్శి ఇల్లేందుల ఆంజనేయులు గుప్తా, ఉపాధ్యక్షులు జంపాల వీరేశం , కోశాధికారి ప్రొద్దుటూరు వెంకటేశం గుప్తా, జాయింట్ సెక్రటరీ పయ్యావుల ప్రశాంత్,ఉత్సవ కమిటీ కన్వీనర్ పయ్యావుల సతీష్,కో కన్వీనర్లు మంగలి అనిల్,కొలనుపాక ప్రభాకర్, తనోజ్ కుమార్, శ్రీను,వరుణ్ కమిటీ కార్యదర్శులు రాసకచుల జగదీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



**కుత్బుల్లాపూర్: (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగవద్గీత సత్సంగ్ భజన మండలి సభ్యులు నగర సంకీర్తన కార్యక్రమాలను ఉదయం తెల్లవారుజాము నుండి ప్రారంభించారు. అనంతరం పూజా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యాలు చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి సోదర భావం ఐక్యత, సమాజంలో పరస్పర సహకారం మరింత బలపడతాయని ఆకాంక్షించారు. శ్రీకృష్ణ భగవానుని సందేశాలను ప్రతి ఒక్కరు ఆచరిస్తూ భవిష్యత్తు తరాలకు అందించే విధంగా దైవ మార్గంలో నడవాలని సూచించారు.
శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలయ్య ప్రాంగణంలో భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ టి.రాజేశ్వర్ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు కాలనీవాసులు, చిన్నారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





చిన్ని కృష్ణయ్య మాన్విక్





కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు మరియు గోపిక వేషధారణలు

## షాద్‌నగర్ ఎస్సీ సమీకృత హాస్టల్‌లో

# విద్యార్థులతో వంట సామగ్రి సరఫరా

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకాష్ నాయక్







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
విద్యార్థులకు విద్యతో పాటు భద్రమైన వాతావరణం కల్పించాల్సిన హాస్టల్‌లో వారితోనే పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. షాద్‌నగర్ పట్టణంలోని ఎస్సీ సమీకృత హాస్టల్‌లో కూరగాయలు,పండ్లు,గుడ్లు, ఇతర వంట సామగ్రిని తరలించే పనుల్లో విద్యార్థులను వినియోగిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆకాష్ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,హాస్టల్ నిర్వహణలో భాగంగా అవసరమైన సరుకులను తీసుకురావడం,తరలించడం వంటి పనులను సిబ్బంది చేయాల్సిఉండగా..విద్యార్థులతోనే ఆ పనులు చేయించడం సరికాదని ఆకాష్ నాయక్ అన్నారు. విద్యార్థులు చదువుకోవాల్సిన సమయంలో వారితో పనులు చేయించడం నిత్యకృత్యంగా మారిందని ఆరోపించారు.

**సరఫరా చేసే క్రమంలో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**

విద్యార్థులు వంట సామగ్రిని తరలించే క్రమంలో అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. చిన్న నిర్లక్ష్యం కూడా విద్యార్థుల భద్రతపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్‌కు పంపేది చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశతోనే తప్ప పనులు చేయడానికి కాదని పేర్కొన్నారు. హాస్టల్‌లో విద్యార్థులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను పరిశీలించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాలనీ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి - ఆలయ అభివృద్ధి రూ.50000 విరాళం అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూక్ నగర్ మండలం మెల్లగూడ గ్రామపంచాయతీలోని కాలనీ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి తన వంతుగా రూపాయలు 50,000 విరాళం అందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందిరి పై ఆంజజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంట ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెల్లగూడ సర్పంచ్ మంగ రవి నాయక్,కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,మెల్లగూడ ఉపసర్పంచ్ పాత్లావత్ రాజు నాయక్,నాయకులు మహిపాల్ గౌడ్,రాముడు నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు

**ఉమ్మడి జలాశయాల్లో తగ్గిన నీటి నిల్వలు**

**విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని విడుదల చేయవద్దని స్పష్టీకరణ**

**తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం**

**పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలని సూచన**




**న్యూఢిల్లీ,, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**
ఉమ్మడి జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) తెలుగు రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేవలం విద్యుత్ ఉత్పత్తి అవసరాల కోసం జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయవద్దని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను బోర్డు స్పష్టంగా ఆదేశించింది. ప్రస్తుతం కృష్ణా బేసిన్‌లోని ఉమ్మడి ప్రాజెక్టులలో నీటి లభ్యత ఆశాజనకంగా లేదని, అందువల్ల అందుబాటులో ఉన్న జలాలను అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని బోర్డు నొక్కి చెప్పింది. ఇరు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించడంతో పాటు, ముఖ్యంగా పోతిరెడ్డిపాడు నుండి నీటి విడుదలను నియంత్రించాలని స్పష్టం చేసింది.
నీటి ఎద్దడి నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉందని బోర్డు గుర్తు చేసింది. ఉభయ రాష్ట్రాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, నీటి వినియోగంలో సంయమనం పాటించాలని కోరింది. నీటి కొరత తీవ్రంగా ఉన్నందున, వృథాను అరికట్టి ఇరు రాష్ట్రాలు సమన్వయంతో వ్యవహరించాలని హితవు పలికింది.

## అక్రమ పట్టాలపై అధికారులు చర్యలు తీసుకోండి

**అక్రమ పట్టాలకు అధికారుల ఆసరా-ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరుల పాగా**

**చర్యలు తీసుకోవాలి. గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనేం ప్రతాప్..**

**అధికారులకి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమే.. -పట్టింపే లేని మండల రెవెన్యూ అధికారి**



**వాజేడు, సెప్టెంబర్ 5,(ప్రజావినికిడి):**వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని,గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్,ఎం,బి గెస్ట్ హౌస్ ఆవరణలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ హాజరై మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల భూబదలాయింపులు నిరోధించే 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ భూములు గిరిజననేతర్ల పరం కాకూడదు అనే ఉద్దేశంతో అనాటి ప్రభుత్వాలు తెచ్చిన,ఎల్ టి ఆర్,1/70,పిసా చట్టాలను రెవిన్యూ అధికారులు ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. వెంకటాపురం మండలం మరికల(జెడ్)లో అనేక భూ అక్రమాలు జరిగాయని,వాటికి నిదర్శనంగా సర్వేనెంబర్ 123,122,120 గల సర్వే నెంబర్లు గిరిజనేతరులకు వందల ఎకరాల అక్రమ పట్టాలు చేశారని పూనెం ప్రతాప్ అన్నారు. డిజిటల్ రికార్డులు తారుమారు చేస్తూ, భూభారతిలో డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ తో నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుల పేర్లను నమోదు చేస్తూ అధికారులే అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు పత్రాలతో 1/70 నిబంధనలు ఉల్లంఘించి భూమి హాక్కుపత్రాలు పొందారని,ఇది రెవెన్యూ అధికారులకి తెలిసిన ఎందుకు మౌనం వహిస్తున్నారని,ఇది చాలా సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ఈ అక్రమ పట్టాల విషయమై మండల రెవెన్యూ అధికారికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని ఆయన మండిపడ్డారు. త్వరలో ఈ విషయమై హైకోర్టు పిటిషన్ దాఖలా చేసి పట్టా మార్పిడి సవాల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి రాజేష్,తాటి లక్ష్మయ్య,భీమయ్య,సిద్దు,చంటి, కొమరయ్య, రమేష్,చందు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణ గోపిక వేషాధారణలో చిన్నారుల కోలాహలం**



దర్మవరంలో



గుమ్మడిదొడ్డిలో...

**వాజేడు,సెప్టెంబర్ 5,(ప్రజావినికిడి):**
ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సాయంత్రం పాల ఉట్ల వేడుకలు అంబరాన్నంటాయి. వాడవాడలో పాల ఉట్లను యువకులు ఉట్లను పగుల గొట్టారు. ఓ వైపు వర్షపు జల్లులు పడుతున్నా చిన్నారులు గోపిక,శ్రీకృష్ణుడు వేషధారణలో నృత్య ప్రదర్శనలు కోలాహలం మధ్య కమనీయంగా సాగింది. దుర్గమాత యూత్ ఆధ్వర్యంలో ధర్మవరం లో 15 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన పాల ఉట్టిని యువకులు ఉట్టి గొట్టారు. చిన్నారులు వేషధారణలు, కోలాటాలు పురవీధుల గుండా కొనసాగాయి. యువకులు వాడవాడల్లో పాల ఉట్లను ఏర్పాటుచేసి ఆనందోత్సవాల మధ్య ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. కార్యక్రమంలో దుర్గమాత యూత్ సభ్యులు, విద్యార్థు లు పాల్గొన్నారు.
శక్తిపీఠంలో స్వామి శాందనంద ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.
**గుమ్మడిదొడ్డిలో కృష్ణాష్టమి:** శ్రీకృష్ణ జన్మ దినోత్సవం సందర్భంగా గుమ్మడిదొడ్డి గ్రామంలో ఉట్టి కొట్టే పండగని నిర్వహించారు సర్పంచ్ భరత్ కుమార్,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా ఉట్టి కొట్టిన పిల్లలకి శ్రీకృష్ణుడి దేవుడు ఫోటో బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పిల్లలు పాల్గొన్నారు

## బస్వాపూర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**బస్వాపూర్, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** సిద్దిపేట జిల్లా: కోహెడ మండలం: బస్వాపూర్ గ్రామంలో శ్రావణ బహుళ అష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీకృష్ణుడిని భక్తులు కొలిచారు. దశావతారాల్లో శ్రీకృష్ణ అవతారం విశిష్టమైనదిగా భక్తులు భావిస్తారని పేర్కొన్నారు. భక్తకోటిని పులకింపజేసే పర్వదినాల్లో కృష్ణాష్టమికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. కృష్ణావతారం ప్రేమకు పత్రిక అని,ప్రేమే దైవమని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు. జగమంత ప్రేమమయంగా ఉండాలని, ప్రజలను ప్రేమతో కాపాడేందుకు భగవంతుడు ప్రేమ స్వరూపుడై మానవ అవతారం ఎత్తాడని భక్తులు విశ్వసిస్తారు. బాల్యంలో శ్రీకృష్ణుడు గోపికల ఇళ్లలో పాలు,పెరుగు, వెన్నను దొంగిలించి తన స్నేహితులతో కలసి పంచుకునే వాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శ్రీకృష్ణుడు బాల్య లీలలను స్మరించుకుంటూ భక్తులు భజనలు కీర్తనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

## బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా నిరసన కార్యక్రమం.

**ఎల్బీనగర్ సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**



బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమం నిర్వహణలో భాగంగా మహిళల పోరుబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపేట్ డివిజన్ పరిధిలోని ఓమిని హాస్పిటల్ నుంచి జైన్ మందిర్ వరకు బారాస పార్టీ మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవి రెడ్డి సుధీర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీల అమలుకోసం మహా పోరాటం అని,మహిళలకు ఇచ్చిన హామీల అమలు నెరవేర్చాలని తెలిపారు. అలాగే గత ఎన్నికల సమయంలో మహిళలకు ప్రకటించిన రూ. 2,500 ఆర్థిక సాయం వెంటనే అమలు చేయాలి, కేసీఆర్ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని,కల్యాణలక్ష్మి,షాదీముబారక్ తదితర హామీలను అమలు చేయాలని, మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మహిళల హక్కుల కోసం. మహిళలే ముందుకు సాగుతూ,హామీల అమలుకోసం ఐక్యంగా పోరాడడం జరిగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,సీనియర్ మహిళలు,పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు,ఉద్యమకారులు,పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక







శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, రాధమ్మ వేషధారణలో మెరిసిపోతు సాంప్రదాయ వస్త్రాలు, ఆభరణాలతో అలరిస్తున్న చిన్నారులు శ్రీయాన్,మాన్విక్,కృతిక్ సాయి,మోక్షిత

: (ప్రజావినికిడి)
















# గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు.. నిందితుడు జాన్ సైదా హర్యానాలో అరెస్ట్

**గుంటూరు , సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**



గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన షేక్ జాన్ సైదాను పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు. మూడు నెలలుగా బాలిక ఆచూకీ లభించకపోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, పోలీసులు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిందితుడిని పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే, గుంటూరులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలికను షేక్ జాన్ సైదా (రబ్బానీ) ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకుని, మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. తన కుమార్తె అపహరణకు గురైందని, ఆమెను తమకు అప్పగించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ బాలిక తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ తుహిన్ కుమార్ ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. మూడు నెలలు గడిచినా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోవడం పోలీసుల వైఫల్యమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇలాంటి పోలీసులు ఉండటం ప్రభుత్వానికి సిగ్గుచేటు" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌ను పోలీస్ స్టేషన్‌లోకి రాకుండా అడ్డుకోవడంలో చూపిన శ్రద్ధ, బాలికను రక్షించడంలో ఎందుకు చూపలేకపోయారని న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది.

ఈ కేసు దర్యాప్తులో స్థానిక పోలీసులపై తమకు నమ్మకం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం, బాలికను గురువారం కోర్టులో హాజరుపరచాలని నేరుగా ఏపీ డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇంత తీవ్రంగా స్పందించడంతో, డీజీపీ సిట్ నియామకం జరిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే, సాంకేతిక ఆధారాలతో నిందితుడు జాన్ సైదా హర్యానాలో ఉన్నట్లు గుర్తించి, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని, బాలికను గుంటూరుకు తరలించే ప్రక్రియను పోలీసులు ప్రారంభించారు.

# రేడియోగ్రాఫర్లు, నర్సులు, పీహెచ్‌సీ సిబ్బంది సమస్యలకు పరిష్కారం

**మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో కీలక ఉత్తర్వులు జారీ**

**ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహకాలు**




**అమరావతి, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) విజ్ఞప్తులపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి వీరపాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ చక్రధర్‌బాబు సమీక్షలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులు కాంట్రాక్టు ఉద్యోగులకు ఊరట నిచ్చేలా కీలక ఉత్తర్వులు జారీ చేశారు.

**రేడియోగ్రాఫర్లకు ప్రత్యేక సెలవులు**

రేడియేషన్ ముప్పును ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ రేడియోగ్రాఫర్లు, రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్లకు ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. బోధనాస్పత్రుల్లో ఎక్స్‌రే, రేడియాలజీ విభాగాల్లో విధులు నిర్వహించే అర్హులైన సిబ్బందికి ప్రతి 11 నెలల విధి పూర్తయిన తర్వాత 30 రోజుల తప్పనిసరి ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. ఈ సెలవును సాధారణ లీవ్ ఖాతా నుంచి మినహాయించరాదని స్పష్టం చేసింది.

సిబ్బంది సర్దుబాటుపై పీహెచ్‌సీల్లో సిబ్బంది కొరత, విధుల సర్దుబాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఆదేశించింది. పగటి సమయంలో ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్ఓల సేవలను, రాత్రి సమయంలో అవసరానికి అనుగుణంగా ఎస్ఏడబ్ల్యూల సేవలను వినియోగించాలని సూచించింది. ముఖ్యంగా రాత్రి విధులు నిర్వహించే సిబ్బందికి సహాయకంగా వీరి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొంది.

# గురువే జ్ఞానజ్యోతి.. సమాజ నిర్మాణానికి మార్గదర్శి

## నేడు ఉపాధ్యాయ దినోత్సవం -డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి

**న్యూఢిల్లీ., సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):**

విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత కీలకమైన పాత్ర పోషించేది గురువు. అక్షర జ్ఞానాన్ని అందించడమే కాకుండా, క్రమశిక్షణ, విలువలు, బాధ్యత, మానవత్వం వంటి గొప్ప లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి. అందుకే ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు.

స్వతంత్ర భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండో రాష్ట్రపతిగా సేవలందించిన ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఉపాధ్యాయ వృత్తిపై ఆయనకున్న అపారమైన గౌరవం, విద్య పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకం.



**పాఠ్యపుస్తకాలకు మించి జీవిత పాఠాలు**

ప్రస్తుత కాలంలో విద్యా రంగం వేగంగా మారుతోంది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు, డిజిటల్ తరగతులు అందుబాటులోకి వచ్చినప్పటికీ గురువు స్థానం మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వైఫల్యాలను అధిగమించే ధైర్యాన్ని ఇవ్వడం, మంచి పౌరుడిగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుడి బాధ్యత. ఒక మంచి ఉపాధ్యాయుడు బోధించే పాఠం తరగతి గది గోడలను దాటి విద్యార్థి జీవితాంతం వెంట ఉంటుంది. అందుకే సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులుగా ఉపాధ్యాయులను అభివర్ణిస్తారు.

**విద్యార్థుల విజయమే గురువుకు నిజమైన గౌరవం**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులు తమ గురువులను సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను సన్మానించి వారి సేవలను గుర్తించడం ద్వారా సమాజం వారికి కృతజ్ఞతలు తెలియజేస్తుంది. గురువు అందించిన జ్ఞానం, చూపిన మార్గం, ఇచ్చిన ప్రోత్సాహం విద్యార్థి జీవితాన్ని మార్చగలవు. విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగడమే ఉపాధ్యాయుడికి లభించే అత్యున్నత పురస్కారం.

ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు.. గురువు గొప్పతనాన్ని గుర్తుచేసుకునే రోజు. మన జీవితంలో విజయం సాధించేందుకు దారి చూపిన ప్రతి గురువుకు కృతజ్ఞతలు తెలిపే సందర్భం. జ్ఞానాన్ని పంచుతూ భావితరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

"గురువు ఒక దీపం.. తాను వెలుగుతూ ఎన్నో జీవితాలకు వెలుగునిచ్చే మహోన్నత వ్యక్తి."

# ట్రంప్ దృష్టిలో అగ్రస్థానంలో మోదీ

## అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

**న్యూఢిల్లీ,, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు




భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

# సరికొత్తగా హస్త కళలు

**ఆధునిక డిజైన్లతో సంస్కృతీ సంప్రదాయల కళారూపాలు**

**కళారూపాల తయారీలో 770 మంది కళారులకు శిక్షణ**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ**

**రూ.1.35 కోట్లు విడుదల చేసిన కేంద్రం**

**క్లస్టర్ల వారీగా శిక్షణ కార్యక్రమాలు**

**200 మందికి శిక్షణతో పాటు టూల్ కిట్ల అందజేస్తాం**

**-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**



**అమరావతి,, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** మారుతున్న అభిరుచులు, హస్త కళలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్త కళాకారులకు మెరుగైన జీవనం, ఆర్థిక భరోసా కలిగించేలా చర్యలు చేపట్టాయి. హస్త కళారూపాల తయారీలో మరింత ప్రావీణ్యం పెంపొందించడంతో పాటు ఆధునిక డిజైన్ల తయారీలో శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.35 కోట్లను వెచ్చించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళారూపాలను తయారు చేస్తున్న 770 మంది హస్త కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టనుంది. ఇందుకోసం శిక్షణా కార్యక్రమాలు ఆయా కళారూపాలను బట్టి నెల, రెండు నెలల పాటు ఇవ్వనున్నారని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన జారీ చేసింది. రాష్ట్రంలో చేతివృత్తులకు అండగా నిలవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడంతో పాటు చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇప్పుడు హస్త కళాకారులకు కూడా ఆర్థిక భరోసా కలిగేలా ఆయా కళారూపాల తయారీలో మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ప్రఖ్యాతిగాంచిన హస్త కళారూపాలను తయారీ చేస్తున్న కళాకారులను గుర్తించి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని రెండు ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు. ఈ శిక్షణల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూ.1,35,16,314లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.1.01 కోటి నిధులు మంజూరయ్యాయన్నారు. రాష్ట్రంలో ఆయా క్లస్టర్లలో ఉన్న హస్త కళాకారులకు రెండు విధాలుగా శిక్షణివ్వనున్నట్లు వెల్లడించారు. గురు-శిష్యహస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్చ్‌పీ), డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా నెల, రెండు నెలల శిక్షణ ఇవ్వనున్నామన్నారు. గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్చ్‌పీ) రెండు నెలలు, డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) నెల రోజుల పాటు శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ)లోని కొయ్యబొమ్మల తయారీకి కూడా రెండు నెలల పాటు ఇవ్వనున్నామన్నారు.

**200 మందికి శిక్షణతో పాటు పనిముట్లు**

గురు-శిష్యహస్త శిల్ప్ ప్రశిక్షణ్(జీహెచ్చ్‌పీ) శిక్షణ కార్యక్రమంలో భాగంగా చెక్క బ్లాక్ తయారీ, కలంకారి బ్లాక్ ప్రింటింగ్, దుర్గి రాతి శిల్పం, అగరుబత్తి తయారీ, తాటి ఆకుల కళ, కొబ్బరి చిప్పల కళ, శ్రీకాళహస్తి కలంకారి వంటి హస్తకళలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా చెక్క



శిల్పం, టెర్రకోట బొమ్మలు, లేస్/హ్యాండ్‌మేడ్ నిటెడ్ గూడ్స్, అల్లగడ్డ రాతి శిల్పం, శ్రీకాళహస్తి కలంకారి, వెదురు-చెరకు కళలు, సవర గిరిజన చిత్రకళ, బొబ్బిలి వీణ, ఇమిటేషన్ జ్యువెలరీ తదితర కళారూపాల తయారీపై మరో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. వారిలో అనంతపురం, పల్నాడు, అనకాపల్లి క్లస్టర్లకు చెందిన 50 మంది చొప్పున 200 మంది అరటి ఫైబర్, చెరకు-వెదురు, వుడ్ టర్నింగ్, ల్యాకర్‌వేర్, దుర్గి రాతి శిల్ప కళాకారులకు శిక్షణతో పాటు ఇంప్రీవుడ్ టూల్ కిట్ డిస్ట్రిబ్యూషన్ ప్రొగ్రామ్(ఐటీడీపీ) ద్వారా పనిముట్లు పంపిణీ చేయనున్నామన్నారు. ఈశిక్షణా కార్యక్రమాలు కృష్ణా, గుంటూరు, ఎన్‌టీఆర్, అనకాపల్లి, డా. బీఆర్. అంబేద్కర్ కోనసీమ, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, తూర్పు గోదావరి, నంద్యాల, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనంతపురం, పల్నాడు తదితర జిల్లాల్లోని కళాకారులకు ఉపయోగపడనున్నాయని మంత్రి తెలిపారు.

**కళాకారుల ఆదాయం పెంపే లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు, కళాకారుల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. సంప్రదాయ కళలను కాపాడుతూ ఆధునిక డిజైన్లు, మెరుగైన శిక్షణ, నాణ్యమైన పనిముట్లు అందించడం ద్వారా హస్తకళాకారులకు ఆర్థికంగా మరింత వెన్నుదన్నుగా ఉండేలా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. త్వరలోనే ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు వెల్లడించనున్నామని మంత్రి సవిత తెలిపారు



# జీవనకాల గరిష్ఠానికి స్మాల్ క్యాప్స్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపుపై ఆందోళనలు తగ్గడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. అయితే కీలక స్థాయిల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు మార్కెట్ జోరును కొంత అడ్డుకున్నాయి. విస్తృత మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతుతో స్మాల్‌క్యాప్ సూచీలు కొత్త జీవనకాల గరిష్ఠాలను తాకాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 362.57 పాయింట్లు (0.48 శాతం) లాభపడి 76,515.43 వద్ద ముగిసింది. ఓ దశలో 730 పాయింట్ల వరకు ఎగబాకి 76,883.14ను తాకింది. నిఫ్టీ 24.25 పాయింట్లు (0.10 శాతం) పెరిగి 23,897.70 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 24,005.75 వరకు వెళ్లింది. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ సూచీ 1 శాతానికి పైగా పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. బ్యాంకింగ్ మినహా ఆర్థిక సేవల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. మరోవైపు నిఫ్టీ ఐటీ 0.47 శాతం, ఫార్మా 0.68 శాతం, హెల్త్‌కేర్ 0.87 శాతం చొప్పున నష్టపోయాయి. మార్కెట్‌లో ఒడుదొడుకులను సూచించే ఇండియా వీఐఎక్స్ 6.24 శాతం తగ్గి 10.63కి చేరింది. ఆగస్టులో కోర్ ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గే అవకాశాలు ఫెడ్ వడ్డీ రేట్ల విషయంలో విరామం ఉంటుందనే అంచనాలను బలపరచొచ్చని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు బలమైన కంపెనీల ఆర్థిక ఫలితాలు, స్థిరమైన ఆర్థిక వృద్ధి, దేశీయ డిమాండ్ మార్కెట్‌పై మదుపర్ల నమ్మకాన్ని కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. రూపాయి 0.09 శాతం బలపడి డాలర్‌కు రూ.94.48 వద్ద ట్రేడైంది. ఎఫ్‌సీఎన్‌ఆర్ డిపాజిట్లలోకి కొత్తగా నిధులు రావడం డాలర్ లిక్విడిటీకి మద్దతిచ్చింది.

# నేపాల్ బాధితులకు అండంగా నిలిచిన సోనూసూద్



**న్యూఢిల్లీ,, సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** ఇటీవల సంభవించిన తీవ్ర వరదలతో అల్లాడుతున్న నేపాల్ ప్రజలను ఆదుకునేందుకు ప్రముఖ నటుడు, రియల్ హీరో సోనూసూద్ రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. బాధితులకు అవసరమైన దుప్పట్లు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సరుకులను భారత్ నుంచి తరలించి, క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అయితే, సోనూసూద్ నేపాల్ పర్యటనపై ప్రముఖ జర్నలిస్ట్ అజిత్ అంజుమ్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. పనులు ఇంకా ప్రారంభం కాకముందే ఆయనను దేవుడిగా చిత్రీకరిస్తూ ప్రచారం చేసుకోవడం కేవలం 'సెల్ఫ్ మార్కెటింగ్' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టడం కలకలం రేపింది. అయితే ఈ ప్రతికూల విమర్శలపై సోనూసూద్ ఎంతో హుందాగా, సానుకూలంగా స్పందించారు. "సోదరా.. మీ మనసు చాలా మంచిది. మీరు నేపాల్‌కు రండి, మనమిద్దరం కలిసి ప్రజలకు అండగా నిలబడి సాయం చేద్దాం" అంటూ రీట్వీట్ చేశారు. ఎలాంటి వివాదాలకు చోటు ఇవ్వకుండా, తనను విమర్శించిన వ్యక్తినే నేరుగా సేవా కార్యక్రమంలో భాగస్వామి కావాలని ఆహ్వానించిన ఆయన తీరు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. సోనూసూద్ చూపించిన ఈ సంస్కారం, పరిణతిపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. కాగా, త్రిశూలి నది పరివాహక ప్రాంతాల్లో వరద విధ్వంసం తీవ్రంగా ఉందని, బాధితుల ఇళ్లను పునర్నిర్మించి వారు సాధారణ జీవితం గడిపే వరకు కొన్ని నెలల పాటు తమ 'సూద్ ఫౌండేషన్' తరఫున సహాయక చర్యలు కొనసాగుతాయని సోనూసూద్ స్పష్టం చేశారు. పరాయి దేశంలోనూ మానవత్వాన్ని చాటుకుంటూ ఆయన అందిస్తున్న సేవలకు గానూ అంతటా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

................

# రికార్డు సృష్టించిన ఇటలీ ప్రధాని..



**న్యూఢిల్లీ,, "సెప్టెంబర్,4 (ప్రజావినికిడి):** ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆ దేశ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. యుద్ధానంతర ఇటలీ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా ఆమె నిలిచారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మెలోనీని 'నా స్నేహితురాలు' అని సంబోధిస్తూ, ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ మైలురాయే నిదర్శనమని ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా మోదీ స్పందిస్తూ.. "ఇటలీ యుద్ధానంతర చరిత్రలో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతున్న నా స్నేహితురాలు జార్జియా మెలోనీకి అభినందనలు. ఈ విజయం ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక" అని పేర్కొన్నారు. భారత్-ఇటలీ మధ్య 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' బలోపేతం కావడంలో మెలోనీ స్నేహం కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. భవిష్యత్తులో కూడా ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 2022 అక్టోబర్ 22న ఇటలీ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన జార్జియా మెలోనీ, ఇవాళ్టికి 1,413 రోజులు పదవిలో పూర్తి చేసుకున్నారు. తద్వారా మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ రికార్డును ఆమె అధిగమించారు. గత జులైలో ప్రధాని మోదీ భారత చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా నిలిచినప్పుడు మెలోనీ కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల ప్రజలకు కొత్త అవకాశాలు సృష్టించేందుకు కలిసి పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. గత మే నెలలో మోదీ ఇటలీలో పర్యటించినప్పుడు ఇరు దేశాల సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ ఇరు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా మోదీ, మెలోనీకి సరదాగా 'మెలోడీ' చాక్లెట్ల ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. సోషల్ మీడియాలో వారిద్దరి పేర్లతో వైరల్ అయిన 'చవీవశ్రీశీంఱ' ట్రెండ్‌ను ఇది గుర్తుచేసింది. ఈ ఆసక్తికర క్షణాలను మెలోనీ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇరు నేతల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణం ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

................

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నా రిటైర్మెంట్ దగ్గరపడిందేమో : తాప్సీ



ప్రముఖ కథానాయిక తాప్సీ కొంత కాలంగా పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి సారించిన సంగతి తెలిసిందే. తాప్సీ ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ 'గాంధారి' ఈరోజు నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. దేవాశిష్ మఖీజా దర్శకత్వంలో, కనికా థిల్లాన్ నిర్మించిన ఈ చిత్రంలో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ తన బిడ్డ కోసం పోరాడే పవర్‌ఫుల్ తల్లి పాత్రలో తాప్సీ కనిపించారు. ఇష్వాక్ సింగ్, జతిన్ సర్నా, స్వస్తికా ముఖర్జీ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం విడుదలై మంచి స్పందన పొందుతున్న తరుణంలో... తాప్సీ ఇండస్ట్రీ ధోరణిపై చేసిన కొన్ని సంచలన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ... ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో వస్తున్న కొన్ని రకాల సినిమాలు, మార్కెట్ ధోరణిలను చూస్తుంటే తనకు నటనకు స్వస్తి చెప్పాలనే ఆలోచన వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కథల ఎంపికలో నాణ్యత, ప్రమాణాలు తగ్గించుకుని సినిమాలు చేయాల్సిన పరిస్థితి వస్తే, నటించడం మానేసి ప్రశాంతంగా రిటైర్ అవ్వడమే తనకు ఇష్టమని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా థియేటర్లలోకి వస్తున్న చిత్రాల తీరును గమనించి, "నా రిటైర్మెంట్ సమయం దగ్గరపడిందేమో" అని తన కుటుంబ సభ్యులతో కూడా సరదాగా వ్యాఖ్యానించినట్లు తెలిపారు.

తనకు నటనపై ఎంతో ప్రేమ ఉన్నప్పటికీ, ఎలాంటి స్క్రిప్ట్‌నైనా ఓకే చేసేంత గుడ్డి ప్రేమ మాత్రం కాదని తాప్సీ స్పష్టం చేశారు. మార్కెట్ ట్రెండ్స్ మారుతుంటాయని, కానీ మనం చేసే సినిమాలు చరిత్రగా మిగిలిపోతాయని చెప్పారు. పదేళ్ల తర్వాత తన ఫిల్మోగ్రఫీని తిరిగి చూసుకుంటే తనకైనా, తన అభిమానులకైనా సిగ్గుచేటుగా అనిపించకూడదనేది తన తాపత్రయమని వెల్లడించారు. కష్టపడి సంపాదించుకున్న గుర్తింపును కాపాడుకునేందుకు, తన ప్రమాణాలకు తగిన కథలనే ఎంచుకుంటానని ఆమె స్పష్టం చేశారు.

## తొలిసారి 'హారర్ కామెడీ' బాటలో మాస్ మహారాజా



బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలైతే ఎలా ఉంటుందో మాస్ మహారాజా రవితేజ మరోసారి నిరూపించారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' చిత్రం ఘనవిజయం సాధించి థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఈ చిత్రం తాజాగా రూ. 200 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ సైతం అభిమానులను విశేషంగా ఆకర్షిస్తోంది. సినిమా ఆరంభంలో బేబీ నక్షత్ర, రవితేజ, ప్రియా భవానీ శంకర్‌లపై చిత్రీకరించిన అన్‌సీన్ స్టిల్‌ను చిత్ర దర్శకుడు శివ నిర్వాణ పంచుకుంటూ సక్సెస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న రవితేజ, తన భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో వేగాన్ని పెంచడమే కాకుండా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే సరికొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ఎప్పుడూ రొటీన్ మాస్, కమర్షియల్ ఫార్ములాకే పరిమితం కాకుండా, కెరీర్‌లోనే మునుపెన్నడూ చేయని వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ సరికొత్త ప్రయాణంలో భాగంగా టాలీవుడ్‌లో వైవిధ్యమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయతో రవితేజ చేతులు కలిపారు. 'సరిపోదా శనివారం' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వివేక్ ఆత్రేయ సిద్ధం చేసిన కథ రవితేజను అమితంగా ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రవితేజ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నడూ టచ్ చేయని 'హారర్ కామెడీ' జోనర్‌లోకి తొలిసారిగా అడుగుపెడుతుండటం సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణంగా మాస్ యాక్షన్, ఫ్యామిలీ డ్రామా, క్రైమ్ థ్రిల్లర్లతో పాటు పక్కా ఎంటర్‌టైనర్లలో రవితేజ తన మార్క్ చూపించారు. అయితే ప్రేక్షకులను భయపెడుతూనే కడుపుబ్బా నవ్వించే హారర్ కామెడీ తరహా పాత్రను ఆయన ఇంతవరకు చేయలేదు. వివేక్ ఆత్రేయ మార్క్ విలక్షణమైన స్క్రీన్‌ప్లే, రవితేజ అసమానమైన ఎనర్జీ, టైమింగ్ తోడైతే వెండితెరపై నవ్వుల విందు గ్యారెంటీ అని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. లక్ష్మణ్, శ్రీని సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉంది. వివేక్ ఆత్రేయ చిత్రంతో పాటే మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను కూడా రవితేజ ఖరారు చేశారు.



## చిరంజీవి 'కాకా'.. సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమా షూటింగ్‌పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. చిరంజీవి సహా ప్రధాన తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్ సుదీర్ఘంగా, అత్యంత కీలకమని చిత్రబృందం తెలిపింది.

ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా, ""కాకా' సెప్టెంబర్ 7 నుంచి మళ్లీ యాక్షన్‌లోకి దిగుతోంది. మెగాస్టార్ చిరంజీవి గారు, ప్రధాన తారాగణం పాల్గొనే సుదీర్ఘమైన, కీలకమైన షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది" అని పోస్ట్ చేసింది. దీంతోపాటు సినిమాను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి స్పష్టం చేసింది.ఇటీవలే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'కాకా' టైటిల్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవి రావులపాలెంలోని 'అమ్మాజీ ఆక్వా ఇండస్ట్రీస్'లో సూపర్‌వైజర్ సత్యంగా కనిపించారు. రొయ్యల చెరువులో పడిపోయిన తాళం చెవిని ఒక భారీ విద్యుదయస్కాంతంతో బయటకు తీయగా, దానితో పాటు తుపాకులు, ఇతర ఆయుధాలు రావడం టీజర్‌పై ఆసక్తిని పెంచింది. తాళం చెవికి ఉన్న 'ఐ లవ్ డాడ్' కీచైన్ సినిమాలో బలమైన భావోద్వేగ అంశం కూడా ఉందని సూచించింది. సినిమా వర్గాల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. ఇటీవల చిత్రీకరించిన ఈ ఫైట్, సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలు సమపాళ్లలో ఉన్నాయని చిత్రబృందం నమ్మకంతో ఉంది. ఇప్పటికే ఫస్టాఫ్ ఎడిటింగ్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి.ఈ భారీ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో 'కాకా'పై అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

# 'ఆర్‌సీ 17'కి అంతా సిద్ధం?

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయం సాధించిన జోష్‌లో ఉన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. 'రంగస్థలం' వంటి చారిత్రాత్మక ఇండస్ట్రీ హిట్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రానున్న '=జ17' ముహూర్తపు వేడుకలను రాబోయే దసరా పండుగ సందర్భంగా నిర్వహించి, నవంబర్ నుంచి మైత్రీ మూవీ మేకర్స్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న రూటెడ్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' ఇటీవలే బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని అందుకుంది. జాన్వీ కపూర్



హీరోయిన్‌గా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో మెరిసిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎ.ఆర్. రెహమాన్ అందించిన స్వరాలు ప్రాణంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను కొల్లగొట్టి 'పెద్ది' చరణ్ కెరీర్లోనే సోలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న రామ్ చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సుకుమార్-రామ్‌చరణ్ కాంబినేషన్లో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో తెలిసిందే. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ ఒదిగిపోయిన తీరు, సుకుమార్ అద్భుత దర్శకత్వ ప్రతిభ వెండితెరపై ఒక క్లాసిక్‌గా నిలిచాయి. ఆ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ '=జ17'పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది.

## ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ



ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా 'అన్‌ఫ్రీడమ్'. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. 'అన్‌ఫ్రీడమ్' సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది. ఒకవైపు ఇది ఉగ్రవాదం, మత ఛాందసవాదం వంటి సమస్యలను ప్రస్తావిస్తూనే, మరోవైపు తమ సొంత గుర్తింపు, ప్రేమ, తాము కోరుకున్నట్లుగా జీవించే హక్కు కోసం పోరాడుతున్న వ్యక్తుల కథను ఆవిష్కరిస్తుంది.'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలో విడుదల కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ)కి సమర్పించారు. అయితే, చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సున్నితమైన అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపి, పలు మార్పులను సూచించింది. స్వలింగ సంపర్కానికి సంబంధించిన డైలాగులు, శృంగార సన్నివేశాలు, అలాగే ఉగ్రవాదానికి సంబంధించిన కొన్ని సీన్లు, డైలాగులను తొలగించాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. అయితే నిర్మాతలు మాత్రం సెన్సార్ బోర్డు సూచించిన మార్పులు చేయడానికి నిరాకరించారు. సన్నివేశాలను లేదా కంటెంట్‌ను మార్చడం వల్ల సినిమా అంతా ఎఫెక్టివ్ గా ఉండదని దర్శక నిర్మాతలు భావించారు. దీని తర్వాత, చిత్ర బృందం సెన్సార్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేసింది. అయినప్పటికీ, 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో విడుదల చేయడానికి అనుమతించలేదు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613